సీతమ్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : దేశ విదేశాలలో వేదాంతము మరియు యోగ సాధనలకు ప్రాచుర్యం వచ్చునట్లు చేసి, ఉక్కు కండరాలు మరియు స్టీలు నరాలు, ధృఢ సంకల్పము కలవారిగా కావడానికి కావలసిన స్ఫూర్తిని యువతకందించిన స్వామి వివేకానంద యొక్క 161వ జయంతిని స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిపారు. స్వామి వివేకానంద యొక్క జీవిత సందేశం, స్వామి సంపూర్ణ గ్రంథావళిని పఠించి, ఆచరించి, సాధన చేసి దేశానికి, ప్రపంచమంతటికీ దిశానిర్దేశము చేయగల స్థితికి భారత యువత చేరుకోవాలని, సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ శ్రీ మజ్జి శశిభూషణ రావుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ పిలుపునిచ్చారు. ఈ సభ లో సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, ఎన్ సిసి ఆఫీసర్స్ సత్యవేణి, మజ్జి వరలక్ష్మి, సెక్యూరిటీ ఆఫీసర్ సత్యనారాయణ, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులూ పాల్గొన్నారు.

సత్యా కళాశాలలో ...

స్థానిక తోటపాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన ఉత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చే శారు. కార్యక్రమంలో మొట్టమొదటిగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు స్వామి వివేకానంద ఎంతో స్ఫూర్తి ప్రదాత అని ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సీఐ వెంకటరావు మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస అయిపోవటం, జూదం, మద్యం అలవాట్లు వంటి చెడు వ్యసనాలకు చాలా మంది బలి అయిపోతున్న నేపథ్యం లో విద్యార్థులు చాల భాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కళాశాల ఎన్ సీ సీ ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి మరియు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరపు నాయుడు, అధ్యాపక అధ్యపకేతర బృందము, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మరుపల్లిలో స్వామి వివేకానంద జయంతి

గజపతినగరం : మండలంలోని మరిపల్లి గ్రామంలో గురువారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో యువకులు పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు

ఘనంగా జాతీయ యువజన ఉత్సవాలు

చీపురుపల్లి : స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ.ఆధ్వర్యంలో జరిగింది. ఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో భారత్ ప్రభుత్వం మరియు నెహ్రూ యువ.కేంద్రం వారు చేపట్టిన 26వ జాతీయ వారోత్సవాలు మద్దతు గా నిర్వహించారు పట్టణంలో స్వామి వివేకానంద జయంతి పురష్కరించుకొని బస్ స్టేషన్ దరి విగ్రహానికి నివాళు లర్పించారు కార్యక్రమానికి వైఎస్సార్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ యిప్పిలి అనంతం, ముఖ్య అతిథి విజయనగరం పార్లమెంట్ సభ్యులు. తనయుడు వైఎస్సార్ పార్టీ యువనాయుకులు బెల్లాన వంశీ కృష్ణ,మంగళగిరి శ్రీనివాసరావు, పాల్గొని స్వామి వివేకానంద కు పుష్పాఅలకరణం చేసారు. ఇటీవల నిర్వహించిన ప్రతిభ పోటిలో గెలుపు పొందిన విద్యార్థులకు అతిథులచే బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామదాసు, జానజాగృతి జానపద గేయకులు వి.మోహన్ రావు,గొర్లె రమణ తన జానపద గేయలతో యువత ను చైతన్యం పరిచారు ఆశయ సంస్థ సెక్రటరీ.యం.లక్ష్మణరావు,సత్యనారాయణ యువత పాల్గొన్నారు.

నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి శనివారం ఉదయం 7 గంటలకు నగరానికి చేరుకొని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ట్రై సైకిల్ అందించిన జెడ్పి చైర్మన్

విశాలాంధ్ర-విజయనగరం: మెంటాడ మండలం పిట్టాడ గ్రామానికి చెందిన బోను సూరి అనే వికలాంగునికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ట్రై సైకిల్ అందించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కార్యాలయంలో డిజేబుల్ శాఖ సహకారంతో ఈ ట్రై సైకిల్ అందజేశారు.గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, జడ్పిటిసి లంక రత్నాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సామర్థ్యంలో సెంచూరియన్ ముందంజ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సాంకేతిక సామర్థ్యంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ముందంజలో ఉందనొ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి ఎస్ఎన్ రాజు ఆహ్వానం మేరకు ఆయన గురువారం విశ్వ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 దశకంలో ఇంజనీరింగ్ విద్యనభ్యసించాలంటే ఇతర రాష్ట్రాలకు పరుగులు తీయాల్సి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో నాడు-నేడు కింద విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారన్నారు. సెంచూరియన్ యాజ మాన్యం లాభాపేక్ష లేకుండా మారుమూల ప్రాంతంలో విశ్వ విద్యా లయం నెలకోల్పడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థుల అమ'రాలు తీరుతున్నాయన్నారు. తక్కువఖర్చుతో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం దక్కిందన్నారు. కాగా, మరింత ఎక్కువమందికి ఉద్యోగ, ఉపాధి కల్పన కోర్సులు అందించాలని కోరారు. ప్రభుత్వపరంగా తన వంతు సహ కారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు విశ్వవిద్యాలయంలో అమలుచేస్తొన్న కోర్సులు, సాంకేతిక శిక్షణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ విభాగంలో ఇ-ఆటో, మెకానికల్, టైలరింగ్ యూనిట్లను సందర్శించారు. వర్సిటీలో తయారుచేస్తొన్న ఇ-ఆటోల ను ప్రారంభించారు. ఆ తరువాత సెంచూరి యన్ విద్యార్థులు రైతులకై రూపొందించిన డ్రోన్లను తిలకించారు. విద్యార్థులు తయారుచేసిన బిఎస్-4 అశోక్ లేలాండ్ మోడల్ ఇంజన్ పనితీరును పరిశీలించి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో రిజి స్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డీన్ సన్నీడియోల్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ ఆచా ర్యులు, డాక్టర్ పల్లవి, మండల వైసీపీ అధ్యక్షులు వల్లిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తనివ్వం...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పండగ నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏపీఎస్ఆర్టీసీ చూస్తుందని జోనల్ చైర్మన్ గదల బంగారమ్మ అన్నారు. గురువారం విజయనగరం డిపో పరిధిలో రెండు ఆల్ట్రా పల్లె వెలుగు బస్సులను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల సౌకర్యార్థం ఈ రెండు బస్సులు విజయనగరం నుండి పార్వతీపురం రూట్‌లో తిరుగుతాయన్నారు.

భోజన కార్మికుల బాధలు పట్టవా..? : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ఎన్నో వ్యయ, ప్రయాసలను ఓరుస్తూ పాఠశాలల్లో పిల్లలకి భోజనం వండిపెట్టే మధ్యాహ్న భోజన నిర్వాహకులకి చాలీ చాలని వేతనాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడంలేదని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (హెచ్.80) (ఎఐటియుసి) ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కార్మికులు తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేగల మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు అతి తక్కువజీతానికి పనిచేస్తున్న ఈ కార్మికులకు ప్రతినెల బిల్లులు ఇవ్వకపోయినా ప్రభుత్వ పెద్దలు ఎప్పటికైనా వారి కష్టాన్ని గుర్తిస్తారని నమ్మకంతో అధిక వడ్డీలకి అప్పులు చేసి మరీ ఈ పథకాన్ని సజావుగా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లు గడుస్తున్న పాలకులు కనీసం వీరి నమన్యలు వట్టించు కోకపో వడం బాధాకరమన్నారు. తమ పాఠశాలల్లో ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారంగా బడిపిల్లలకి కడుపునిండా రుచికరమైన భోజనం వండి పెడుతున్న వంటలక్కల సమస్యల పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా వారికి కనీస వేతనంగా రూ.10వేలు ఇవ్వాలని, తొలగించిన కార్మికులను నష్టపరిహారం ఇవ్వాలని, నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని, మూడు నెలల వంట నిర్వహణకు అడ్వాన్స్ ఇవ్వాలని, వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని తదితర డిమాండ్లను తక్షణమే పరిష్కారం చేయకపోతే భవిష్య త్తులో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి పెద్ద ఎత్తు న పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనున్నారు.

కందిపప్పు నాణ్యత భేష్..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డిపోలు (ఎంఎల్ఎస్ పాయింట్ల) ద్వారా సరఫరా చేస్తున్న కంది పప్పు నాణ్యత భేషుగ్గా ఉందని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం పలువురు సమక్షంలో కందిపప్పు నాణ్యతను నిర్ధారించేందుకు గాను పొయ్యిపై ఉడికించి చూశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ మూర్తి మాట్లాడుతూ రేషన్ విని యోగదారులకు కందిపప్పు అందజేసే ముందు నాణ్యతను పరిశీలించామని, చాలా బాగా ఉడికిందని, నాణ్యత భేషుగ్గా ఉందన్నారు.

లెండి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-డెంకాడ: జొన్నాడ వద్ద గల లెండి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణంలో గురువారం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి ని ఆహ్వా నిస్తూ ముందస్తు సంబరాలను కళాశాల విద్యార్థులు సిబ్బంది యాజమాన్యం సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా భోగి మంటల చుట్టూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేశారు. రంగవల్లులు, గాలిపటాలు, పిండివంటలు చేస్తూ సాంప్రదాయ దాయ వస్త్రాభరణములతో విద్యా ర్థినీ విద్యార్థులు మురిసిపోయారు. కళాశాల చైర్మన్ పి మధుసూదన రావు, వైస్ చైర్మన్ పి శ్రీనివాసరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కెశివరామకృష్ణ ప్రిన్సిపాల్ డా వి వి రామారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విలువలతో కూడిన విద్యతో పాటు సంప్రదాయాలను ప్రోత్సహిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా హరిబాబు తమ్మినేని, డా పరాంకుశం అన్ని విభాగాల అధిపతులు డా రాజన్ బాబు, డా రామారావు, డా రాజేంద్ర, డా సుబ్బరామయ్య, డా సతీష్ పూజారి డా దుర్గా శైలజ, తదితర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన ఏపి ఎన్జీఓ ఉద్యోగులు

విశాలాంధ్ర-భోగాపురం: కొత్తగా ఎన్నికైన ఏ.పి.ఎన్జీఓ యూనిట్ ఉద్యోగులు ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడును గురువారం కలసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భముగా భోగాపురం లో ఎన్జీఓ భవనానికి స్థలం,నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరగా భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఎన్.జి.ఓ అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్,అసోషియేసన్ అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు గణపతి, సత్యనారాయణ, జి.సత్యనారాయణ, మహిళా కార్య దర్శి కృష్ణవేణి, కార్యవర్గ సభ్యులు సుధాకర్, లక్ష్మణరావు, రమణమూర్తి, ఉదయ్‌కుమార్, సూరి అప్పారావు, అక్రమ్ భోగాపురం, పూసపాటి రేగ, డెంకాడ మండలాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ.

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వావిలపాడు సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాద్ పట్నాయక్ గురువారం ఆక స్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలుపై ఆరా తీశారు.రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు.అనంతరం జగనన్న కాలనీ నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంట సచివాలయ కార్యదర్శులు టి.కన్నం నాయుడు, ఏ.అనూష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాడంగి లో జాతీయ యువజనోత్సవాలు

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: బాడంగి గ్రంథాలయంలో గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్, హెచ్ఎం రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీది అరాచక పాలన: మాజీ మంత్రి కోండ్రు

విశాలాంధ్ర-వంగర : రాష్ట్రంలో అరాచక నియంతపాలన కనసాగుతుందని మాజీ మంత్రి,నియోజకవర్గ ఇంచార్జ్ కొండ్రు మురళీ మోహన్ రావు ధ్వజమెత్తారు. గురువారం ఆయన వంగర మండలం అరసాడ గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం విలేఖరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలో నెట్టేశారని, రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, రోడ్లన్నీ గోతులతో దర్శనమిస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం'కటాయించిన నిధులను దారిమల్లించడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

వివేకానంద బోధనలపై యువతకు అవగాహన కల్పించాలి : డీఎస్పీ మోహన్ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: వివేకానందులవారి జీవితం, లక్ష్యం, సందేశం, వారి బోధనల గురించి యువతకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని బొబ్బిలి డివిజన్ డీఎస్పీ మోహనరావు అన్నారు. గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160 వ జయంతిని పట్టణ పోలీస్ స్టేషన్ లోయువజన దినోత్సవంగా నిర్వహించారు. నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హాజరైన డీఎస్పీ మోహనరావు. సిఐ వి నాగేశ్వరరావు వివేకానందుల వారి చిత్ర పటానికి పూలమాల వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువతరం స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని దేశాన్ని చక్కని మార్గంలో నడిపోయించాలన్నారు. రోటరీ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ మానవ సేవకు అంకితమవటం భగవంతుని సేవతో సమానమని అన్నారు.తోటివారికి సేవ చేయటం ద్వారా ప్రతి మనిషి తనలోని దైవత్వాన్ని చూడవచ్చని అన్నారు.కులాలు,మతాలు,భాషలు, ప్రాంతాలు, వర్గాలు, వర్ణాల వంటి వైషమ్యాలతో నలిగిపోతున్న ప్రపంచానికి ఆయన బోధనలు పరిష్కారం చూపిస్తాయని అన్నారు.యువతకు ప్రేరణ కలిగించి సన్మార్గంలో నడిచేలా చేస్తాయని అన్నారు.కార్యక్రమంలో ఎస్సైలు సత్యన్నారాయణ, జ్ఞాన ప్రసాద్, దాలి నాయుడు పోలీస్ సిబ్బంది రోటరీ అసిస్టెంట్ గవర్నర్ తూముల కార్తిక్ కార్యదర్శి శ్రీహరి ప్రతినిధులు చంద్ర కిషోర్, జి శ్రీనివాసరావు శ్రీనివాసన్, కె నాగరాజు ప్రవీణ్, రామ కృష్ణ డేవిడ్ జె విక్టర్, కృష్ణ మోహన పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికై జేసీకి రైతుసంఘం వినతి

విశాలాంధ్ర-బెలగాం: ఇప్పటివరకు రైతుల వద్ద తయారై ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించి సమస్యలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం ఉమ్మడి జిల్లాల కార్యదర్శి బుడితి అప్పలనాయుడు కోరారు. ఈ సందర్భంగా ఆయన రైతు సంఘం నాయకులతో కలసి పార్వతీపురం మన్యం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ కు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యవసాయాధికారులు తెలిపిన వరిసాగు, ఉత్పత్తి ప్రభుత్వ సేకరణ ధాన్యం విధానంలో నేటికి 1,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు ఇంకా అనుకున్న 1,92,000 మెట్రిక్ టన్నుల ధాన్యానికి జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి ప్రకటించి యున్నారని అంటే కేవలం 30వేల మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే సేకరించడానికి అవకాశం ఉందని పై వివరాలని బట్టి తెలుస్తుందని, ఇదే జరిగితే రైతులను మిల్లర్ల దోపిడీకి మరింత గురికావలసి వస్తుందని, పాలకొండ, వీరఘట్టం మండలాలతో పాటు నీటివసతి కలిగిన సాగుభూమిలో అవరాల పంట ఉన్నందున చేలు బయటకు రాలేదన్నారు. ఫిబ్రవరిలో ధాన్యం నూర్చి అమ్ముకోవడం రైతు ఆనవాయితీ ప్రభుత్వ ధాన్యం సేకరణ వరి మితిని పెంచాలని, ప్రస్తుతం ఒక అంచనా ప్రకారం సుమా రు లక్ష యాభైవేల మెట్రిక్ టన్నులు ధాన్యం పొలాలలో ఉన్నాయని, రైతు అవసరాలు పోను ఇంకా లక్షటన్నుల ధాన్యాన్ని అమ్ముకోవలసి వస్తుందని, ధాన్యం మట్టించి బస్తాలను పంట పొలాల్లోనే ఉన్న ధాన్యంను ఇటీవల కాలంలో జియ్య మ్మవలస మండలం డంగభద్ర గ్రామానికి చెందిన బుడితి గోవిందరావు నకు చెందిన 40 బస్తాలు, నీచుకువలస, నిడగల్లు గ్రామాలతోపాటు వీరఘట్టం మండలానికి చెందిన మహాదేవిపురం గ్రామాల రైతుల యొక్క ధాన్యాన్ని అర్ధరాత్రివేళ మళ్లలో ఉన్న ధాన్యం బస్తాలను దొంగలించుకుపోయారని, కావున తక్షణమే మట్టించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించుటకు తగుచర్యలు చేపట్టాలన్నారు. ముందుగా జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో కూడా జిల్లా అధికారికి వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు ఈదుబిల్లి వెంకటనాయుడు, కిమిడి రామమూర్తినాయుడు, బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

దురిబిలి లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-కురుపాం: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంను యూత్ ఎంపవరుమెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ షేక్. గౌస్ అధ్యక్షత వహించారు స్థానిక బియ్యల వలస సర్పంచ్ శ్రీమతి పువ్వల అజ్జరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సక్రమ మార్గంలో పయనించి మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు, షేక్ గౌస్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తమలో చైతన్యం మరియు పరిజ్ఞానం పెంపొందించి గ్రామాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు , ఈ సందర్భంగా గ్రామ యువత కి వాలి బాల్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ లోని యువత , సచివాలయం సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు..

పారిశుధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ



విశాలాంధ్ర-పాలకొండ: నగర పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ కార్మికులకు గురువారం రెండు జతలు దుస్తులు, కొబ్బరి నూనె, సబ్బులు ఇతర సామాగ్రి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ వై. రాధాకుమారిలు, 62 మంది పురుషులకు యూనీఫారం, 14మంది మహిళలకు చీరలు, జాకెట్లు, తువ్వాళ్లు, కొబ్బరి నూనెలు, సబ్బులు, చెప్పులు తదితర వస్తువులను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పట్టణ ప్రజలకు అన్ని వర్గాల వారికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్. సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పల్లా ప్రతాప్‌రావు, కౌన్సిలర్‌లు 5వ వార్డు కౌన్సిలర్, పట్టణ అధ్యక్షులు వి. మన్మధరావు, 18వ వార్డు కౌన్సిలర్ కిల్లారి మోహనరావు, వైసీపీ నాయకులు పి. దవళేశ్వరరావు, నీలాపు శ్రీనివాసరావు, కె. వెంకటరమణ, మరియదాస్ తదితరులు పాల్గొన్నారు.

అంటు వ్యాధులు కాని వ్యాధులపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రక్త పోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల నియంత్రణ లక్ష్యంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్ జవహర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో అత్యవసర కేసులను ఆసుపత్రిలో చికిత్స, మెరుగైన వైద్యంకు అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో టీనేజ్ గర్భిణీలు, రక్త హీనత లోపం ఉన్నవారిని, వారం రోజుల ముందు ప్రసవ సమయం ఉన్న వారిని ఎఎన్ఎం, గ్రామ సచివాలయ మహిళా పోలీసుల ద్వారా గుర్తించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళలకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి హిమోగ్లోబిన్ శాతం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఐరన్ ఫోలిక్ మాత్రలు అందిస్తున్నామని, ఎన్.సి.డి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అమృత్ సరోవర్ కార్యక్రమం క్రింద చెరువు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, ఐటిడిఏ పిఓ విష్ణు చరణ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. బి. జగన్నాధం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా. ఎంవిజి కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని వేదాంత, యోగ తత్త్వ శాస్త్రంలలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని అన్నారు భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది అన్నారు పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడన్నారు అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు అన్నారు. తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డి మోహన్ రావు, 21 వార్డ్ కౌన్సిలర్ బడే గౌడ్ నాయుడు, అరుకు పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు రవిశంకర్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొంగాడ రామ్మూర్తి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మరిసర్ల కార్తీక్, దుర్గారావు ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొమరాడ : మండలంలో గురువారం స్వామి వివేకానంద జన్మదిన వేడుకల్లో కంభవలస పంచాయతీలో రాజ్యలక్ష్మిపురం గ్రామంలో 2వ వైస్ ఎంపీపీ శరత్‌బాబు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ శరత్ బాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఎంతో ఆదర్శమని ఇప్పుడు ఉన్న యువతి యువకులు అతన్ని ఆదర్శంగా తీసుకోవాలి భావితరాలు యువతరంలో చాలా కీలకమని చదువుతోపాటు మంచి చేసే అలవాట్లు కూడా ఇప్పుడు నుంచే మనం అలవాటు చేసుకోవాలని ఉందని అతను చేసే మంచి చూసి మనము కూడా అతను అడుగుజాడల్లో నడవాలంటే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరికి మంచి చేయాలా యువతి యువకులు ముందుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో కంభవలస సర్పంచ్ అంబటి వెంకటలక్ష్మి గ్రామ ప్రజలు యువతి యువకులు పాల్గొన్నారు.

వివేకానందుని విగ్రహ ప్రతిష్ట



భామిని: యువతకు ఆదర్శ ప్రాయుడు స్వామి వివేకనందుని విగ్రహ ప్రతిష్ట. స్థానిక జిల్లా పరిషత్ పాటశాల అవరణలో గురువారం స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా విగ్రహాన్ని ప్రతిష్టించి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.వో శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శ ప్రాయమని ,ఆయన స్ఫూర్తితో చెడుని విడిచి పెట్టి, మంచిని గ్రహించాలని యువతకు సందేశాన్ని అందిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యులు కే వెంకటరావు, కే సొంబాబు, పి.అర్.టి.యు మండల అధ్యక్షులు వలురౌతు శ్రీరాములు ,రాంబాబు, సన్యాసిరావు, సురేష్ నాయుడు పాల్గొన్నారు.

హరిజన, గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: వివేకానందుని జయంతి సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో వృద్ధ మిత్ర కో- ఆర్డినేటర్ గా పనిచేయుచున్న కె.క్రిష్ణమూర్తి హెడ్ కానిస్టేబుల్ పార్వతిపురం మండలం లోని చినమరికి గ్రామం లో ఎస్సీ ఎస్టీ కాలనీ లో నివాసం ఉంటున్న మహిళ లకు, వృద్ధులకు రగ్గులు (దుప్పట్లు), స్టీల్ గ్లాసులు శుక్రవారం పంపిణీ చేశారు ఈ కార్య క్రమం లో గ్రామ పెద్దలు అయిన గంటా. అప్పలస్వామి, గంటా. లక్ష్మి, నామాల.గంగ, అలజంగి.రాణి, రావుపల్లి.నిర్మల పోలీస్ సిబ్బంది ఉన్నారు.

జీవో 1 సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పుపై సీపీఐ హర్షం

విశాలాంధ్ర-పార్వతీపురం: జీఓ నెంబర్ 1 సస్పెండ్ చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపట్ల పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మధరావు, సహాయ కార్యదర్శి జీవన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు సమితి సభ్యులు ఈవినాయుడు, సూరయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తీర్పును వామ పక్షాలు విజయంగా వర్ణించారు. ప్రజల ప్రాథమిక హక్కులను న్యాయవ్యవస్థ కాపాడిందన్నారు.

శంబర పోలమాంబ హుండీ లెక్కింపు



విశాలాంధ్ర-మక్కువ: శంబర అమ్మవారి చదురుగుడి హుండీ గురువారం నాడు 10 గంటలకు తెరిచి లెక్కించడం జరిగింది. హుండీ నందు మొత్తం 1,95, 952 రూపాయలు ఆదాయం వచ్చిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఎం ప్రసాద్‌రావు, కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ,ఆలయ చైర్మన్ పూడి దాలి నాయుడు మరియు గ్రామస్తులు ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఈ హుండీ మొత్తం 7 నెలల ఆదాయముగా కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ తెలిపారు.

ఘనంగా సుబ్బమ్మ పేరంటాల పండగ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేట గ్రామంలో గురువారం సుబ్బమ్మ పేరంటాల పండుగను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ ముందు ప్రతీఏటా సుబ్బమ్మ పేరంటాలను కొలిచి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు, గ్రామ పెద్దలు తెలిపారు. కోరినకోర్కెలు తీర్చే దేవతని పలువురు భక్తులు చెప్పారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలోను, గ్రామంలోను ప్రధాన వీదుల్లో దీపాలంకరణ చేశారు. జోగమ్మపేట, అప్పయ్యపేట, ఇప్పలవలస,పాపమ్మవలస, గుచ్చిమి తదితర గ్రామాలకుచెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆసియా ఖండంలోనే అతిపెద్ద సంస్థ ఏపీఎస్ఆర్టీసీ

విశాలాంధ్ర-పాలకొండ: ఆసియా ఖండంలోనే అతిపెద్ద సంస్థ ఏపీఎస్ఆర్టీసీ అని ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సెక్రటరీ బాసూరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం స్థానిక డిపో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు, ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ ఆర్టీసీ రవాణా వ్యవస్థ అని, ఈ వ్యవస్థ జనవరి 11, 1958లో ఆవిర్భవించిందని, సుమారు 65ఏళ్లుగా త్రికరణ శుద్ధిగా సేవలందిస్తూ ప్రజలకు వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే సంస్థ ఏపీఎస్ఆర్టీసీ అని కొనియాడారు. ఎందరో కార్మికులు ఈ సంస్థ ద్వారా పనిచేస్తూ ప్రజలు మన్ననలు పొందారన్నారు. నిరంతరం కార్మికుల హక్కుల కోసం వారి రక్షణ కోసం ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఈయూ రాష్ట్ర కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర

వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: స్వామి వివేకానంద జీవితం యువతకు ఎంతో ఆదర్శప్రాయమైనదని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి కే.సత్యం అన్నారు. జాతీయ యువజన దినోవత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయంలో గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ని వెలిగించి నివాళులర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ కార్యదర్శి సత్యం మాట్లాడుతూ స్వామి వివేకానంద హిందూ మత వ్యాప్తికి ఎంతో కృషి చేసారని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. ఉపాధ్యాయలు కె.శ్రీనివాసు రావు, సంతోష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి టి. రామారావు, మేనేజిమెంట్ కమిటి మెంబెర్స్ కె. సత్యం, కె. ఎర్రి నాయుడు, సన్యాసి నాయుడు, ఎం. శ్రీకాంత్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ సి.ఎచ్. వేణు గోపాల్ రెడ్డి మరియు రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని షిర్డీసాయి బాబా ఆలయం ఆవరణలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు విన్నకోట భాస్కరశర్మ, టీడీపీ మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు మాట్లాడుతూ అమెరికాలో ఆంగ్లం లో ఆయన చేసిన ప్రసంగానికి అమెరికా ప్రజానీకం నీరాజనాలు పట్టింద న్నారు. గొప్ప ఉపన్యాసకుడైన స్వామి

వివేకానందను ఆకాలంలో 'లైట్నింగ్ ఆరేటర్' అని పిలిచేవారు. చికాగోలో ఆయన తొలి ప్రసంగం ఈ రోజుకూ ప్రపంచ దేశాలంతట ప్రతి ధ్వనిస్తోందని గుర్తు చేశారు. ఇలా పలు దేశాల్లో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం, ఆయన జీవన విధానం ప్రజల మనస్సులో చెరగని ముద్ర వేసిందని కొనియాడారు. కార్యక్రమంలో షిర్డీసాయి ఆలయ కన్వీనర్ సాయి, సభ్యులు ఇంటి కోటి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంటౌన్ : స్థానిక భారతీయ జనతా పార్టీ విజయనగర అసెంబ్లీ కార్యాలయంలో

గురువారం స్వామీ వివేకానంద జయంతి వేడుకలు జరిగాయి. భాజపా ఆంధ్రప్రదేశ్ స్వచ్ భారత్ కో కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోట జంక్షన్ నుండి మూడు లాంత ర్ల మీదుగా గంటస్తంభం వరుకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భాజపా అసెంబ్లీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కుసుమంచి సుబ్బరావు మాట్లాడుతూ వివేకానందుడు యువతకు ఆదర్శనీయుడని అన్నారు. భాజపా జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని మాట్లాడుతూ వివేకానందుడు దేశానికీ తెచ్చిన పేరు, ప్రేఖ్యాతలను గుర్తుచేశారు. ఈ కార్య క్రమంలో భాజపా రాష్ట్ర కార్యదర్శి తీగెల హరినాథ్, ఆర్ ఎస్ఎస్ సీనియర్ నాయకులు వరహాంన తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: 160, వివేకానంద జయంతిని మాజీ సర్పంచ్ కొరు పోలు అప్పారావు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ యువశక్తి దినోత్సవం సందర్భంగా జంక్షన్లో గల వివేకానందు ని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివేకానందుడు యువతకు ఆదర్శ ప్రాయమైన సూచనలు చేశారని, నేటి ఆధునిక సమాజంలో యువతి, యువకులు ఆయన సూచించిన మార్గంలో నడవాలని అన్నారు. పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాన్యం దేముడు, కనకాల శివ, బంగారు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ: యావత్ ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడు స్వామి వివేకానంద అని,

వివేకానంద విద్యాసంస్థల అధినేత గవర పారినాయుడు పేర్కొన్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు కార్యక్రమం వివేకానంద స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పారినాయుడు మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ మహోన్నత మైన వ్యక్తి వివేకానందుడని, ఆయనన్ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పైడి శంకరరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడిన ఎన్నో సందేశాత్మకమైన సూక్తులు రచించారని, ప్రధానంగా భారత దేశ యువతకు ఎన్నో సందేశాలు అందించారని వాటిని తూచా తప్పకుండా నేటి యువత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి. ప్రసాదరావు, గొర్లె రమణమూర్తి, పి. రాంబాబు, బి. అప్పారావు, బి. రవి, ఆంగ్ల ఉపాధ్యాయులు కెఆర్‌కె మాస్టార్, దేవి, పాడి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూతపడుతున్నా మాన్సస్ విద్యాసంస్థలను ప్రభుత్వమే నడిపించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్రావు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: మూతబడుతున్న మాన్సస్ విద్యా సంస్థలను ప్రభుత్వమే నడిపించాలని కోరుతూ గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిఆర్ఓ గణపతిరావు ను కలసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గదుల వెంకట్రావు మాట్లాడుతూ విజయనగర జిల్లా చారిత్రిక నేపథ్యం కలిగిన రాజులు ఏలబడిలో ఉన్న జిల్లా. స్వతంత్రం రాక పూర్వం నుంచి విజయనగర సామ్రాజ్యాన్ని పూసపాటి రాజవంశీయులు పరిపాలిస్తున్న తరుణం నుంచి నాగరికతను పెంపొందించడానికి, కళలు, పాఠశాలలు, కళాశాలలు ,ఏర్పాటు చేసి నడుపుతున్న పరిస్థితుల్లో విద్య కోసం ఎన్నో పాఠశాలలను కళాశాలలను నెలకొల్పి రాజావారి ఆధ్వర్యంలో నడపడం జరిగేది అని అన్నారు. కాలక్రమేనా స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 1979 లో భూసంస్కరణ చట్టం తెచ్చి భూములను, సంస్థానాలను రాజుల ఆస్థానాల దగ్గర ఉన్న ఆస్తులను ప్రజల పరం చేయమని చట్టం చేయడం జరిగింది అన్నారు. అందులో భాగంగానే రాజుల ఆస్థానంలో ఉన్నటువంటి భూములు భవనాలు విద్యాసంస్థలకు దేవాలయాలకు కేటాయించి నడుపుతున్నా రని అన్నారు. ప్రస్తుత మాన్సస్ సంస్థా నంలో నడుపుతున్న స్కూల్లో కాలేజీలు నష్టాల

పేరుతో మూసివేయడం జరుగుతుందని ఆవేదన వెలబుచ్చారు. ఈ స్కూల్లో కాలేజీల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. అటువంటి నేపథ్యం కలిగిన విద్యాసంస్థలను మూసివేయడం జిల్లా ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ మధ్యకాలంలో మహిళా కాలేజీలు ఐటిఐ సంస్థను మూసివేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఏకైక లా కాలేజీలు ఆన్లైన్ అడ్మిషన్లు జరగకుండా ఆపివేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా మాన్సస్ పరిధిలో నడపబడుతున్న విద్యాసంస్థలను తెరిపించి నడిపే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు రామేశ్వరం రామారావు, కార్యదర్శి ఎస్ ఎన్ రెడ్డి, పందిరి లక్ష్మారెడ్డి జిల్లా నాయకులుపాల్గొన్నారు.

రోటరీ క్లబ్ , కారుణ్య ఫౌండేషన్ సేవలు బేష్

పోలీస్ సబ్ డివిజనల్ అధికారి మోహన్‌రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: సమాజంలో రోటరీ క్లబ్, కారుణ్య ఫౌండేషన్ అధ్యక్షులు జేసి రాజు, మరియు కార్యవర్గ సభ్యులు విశేష సేవలు అందిస్తున్నారని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి మోహన్ రావు సేవలను అభినందించారు.గురువారం పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ సంక్రాంతి పర్వదిన సందర్భంగాపోలీస్ సిబ్బంది యావన్మందికి బొబ్బిలి రోటరీ క్లబ్, కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేశారు. గురువారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రోటరీ, కారుణ్య సంస్థలు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉండేలా సేవలను అందిస్తున్న పోలీస్ సిబ్బంది యావన్మందికి కృతజ్ఞతలు అభినందనలు తెలియచేస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు దీనిలో భాగంగా పోలీస్ సబ్ డివిజనల్ అధికారి మోహనరావు

సిఐ నాగేశ్వరరావు, ఎస్సై లు సత్యన్నారాయణ, జ్ఞాన ప్రసాద్, దాలినాయుడు లను సత్కరించి బహుమతులను అందించారు అదేవిధంగా పట్టణ, గ్రామీణ పోలీస్ సిబ్బందికి డీఎస్పీ కార్యాలయ సిబ్బందికి గ్రామీణ సిఐ తిరుమల రావు తెర్లాం బాడంగి, రామ భద్ర పురం ఎస్సైలకు హెూమ్ గార్డ్స్ కు 98 మంది పోలీస్ సిబ్బందికి సంక్రాంతి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రోటరీ కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, సీఐ నాగేశ్వరరావు, ఎస్సై జ్ఞానప్రసాద్, కారుణ్య చీఫ్ ఆర్గనైజర్ డేవిడ్ జె విక్టర్ ప్రతినిధులు తూముల కార్తిక్, చంద్ర కిషోర్, జి శ్రీనివాసరావు, తదితర్లు పాల్గొన్నారు.

అప్పయ్యపేటలో గడప గడపకు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదబోగిలి మేజర్ గ్రామ పంచాయతీలోని అప్పయ్యపేట గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో "గడప గడపకు మనప్రభుత్వ" కార్యక్రమంను గురువారంనాడు నిర్వహించారు.ఎమ్మెల్యే జోగారావుకు ఎంపీటీసీ బురిడి కుసుమ సూర్యనారాయణ గ్రామపెద్దలు ఘన స్వాగతం పలికారు.అనంతరం గడప గడపకుఎమ్మెల్యే వెళ్లి ప్రజలనుకలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకొని, వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గూర్చి ఆరాతీశారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, దీవించి మరలా ముఖ్యమంత్రి చేయాలని, తనకు కూడా ఆశీస్సులను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఎంపీపీ బలగ రవణమ్మ శ్రీరాములునాయుడు, జడ్పీటీసీ మామిడి బాబ్జి,మండల వైసీపీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, సర్పంచ్ గరికయ్య, ఎంపీటీసీ గౌరీకిరణ్ కుమార్, ఉపసర్పంచ్ అరవింద్, సహకార సంఘం అధ్యక్షుడు కూర్మ, ఎంపిడిఓ ప్రసాద్, మండల అధికారులు, నాయకులు పోలఈశ్వరనారాయణ, ఆర్వీపార్థసారథి, అంబటి కృష్ణంనాయుడు, నడిమింటిరామకృష్ణ, తెంటు వెంకటఅప్పల నాయుడు, సబ్బాన ఆనంద్ సర్పంచులు మహేష్, అన్నం నాయుడు, బొన్నాడ తిరుపతిరావు,లక్ష్మణరావు, కృష్ణ,రామారావు ,తిరుపతిరావు, రెడ్డి అప్పలనాయుడు, రామారావు, భాస్కర్, నారాయణరావు,ఉమా, శ్రీనివాసరావు కన్వీనర్లు సురేష్, రమేష్, సెక్రటరీలు వెంకటరావు,సుధారాణి వెంకటరమణ,సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు, కన్వీనర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు,గృహసారథులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు

మీ ఇండ్లకు భద్రత కల్పిస్తాం...

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: సంక్రాంతి పండక్కి ఇంటికి తాళం వేసుకొని స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు ముందుగా మాకు సమాచారం అందజేస్తే మీ ఇండ్ల వద్ద ప్రత్యేక

భద్రత ఏర్పాట్లుచేస్తామని 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు. ఇల్లు విడిచి బయట వెళ్లేటప్పుడు ఇంటి వద్ద విలువైన వస్తువులు, నగదు ఉంచవద్దని సిఐ విజ్ఞప్తి చేశారు. ఎల్ హెచ్ ఎం ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ గురువారం ప్రజలకు మైకు ద్వారా ప్రచారం కల్పించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ కుమార్ తెలిపారు.

రక్తదాత రామకృష్ణారావుకు సత్కారం

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: భోజన దినోత్సవం సందర్భంగా పొందూరుకు చెందిన యంగ్ స్టార్ యూత్ క్లబ్ వారు గురువారం పొందూరు లో నిరంతర రక్తదాత,

తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక సార్లు (172) రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి రామకృష్ణారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు శాంతారావు, కె. నాగేశ్వరావు, జగన్నాధరావు, సాగి నారాయణ రాజు, యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూమిలో 'హెచ్చరిక బోర్డు'

విశాలాంధ్ర-శృంగవరపుకోట : కిల్తంపాలెం రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 38-1లోని 0.70 సెంట్లు ప్రభుత్వ భూమిలో రెవెన్యూశాఖ గురు వారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది. 70

సెంట్ల ప్రభుత్వ భూమి భవానీ నగరకు చెందిన ఒక కుటుంబం ఆక్రమణలో ఉందని రెవెన్యూశాఖకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు అధికారులు పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారించి అక్కడ హెచ్చరిక బోర్డు పెట్టారు.

మస్తరు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి : మున్సిపల్ కమీషనర్ యస్. శ్రీనివాసరావు మస్తరు కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందరు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరా



న్మెంటల్ సెక్రటరీలు, డ్రైవర్లు మరియు అందరు సూపర్ వైజర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. 14, 15 మరియు 16 వ తేదీలలో జరుగనున్న భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగల దృష్ట్యా ఎవ్వరు కుడా శెలవులు తీసుకోకుండా పారిశుధ్యానికి ఆటంకం ఏర్పడకుండా షిఫ్టుల వారీగా విధులను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, రోడ్లపైన చెత్తలు లేకుండా చూడాలని, కాలువలు మరియు కల్వర్టులను శుభ్రం చేయించాలని ఆదేశించారు. పండుగను పురష్కరించుకుని వివిధ ప్రాంతముల నుండి ప్రజలు వచ్చుచున్నందున పురపాలక సంఘ పరిధిలో అపారిశుధ్యానికి తావు లేకుండా చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు.

చెరువు గట్టుపై కొబ్బరి మొక్కలు నాటిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురువారం రంగప్పవలస నాంచారమ్మా చెరువు గట్టుపై కొబ్బరి మొక్కలను నాటిన ఎంపీడీఓ ఎస్.రామ కృష్ణ. ఈ సందర్భంగా చెరువుగట్టు ఇరువైపులా

కొబ్బరిమొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను క్షేత్ర సహాయకునికి అప్పజెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చేపేన సత్యన్నారయణ, సర్పంచ్ శనపతి రాంబాబు, మండల విస్తరణ అధికారి రేగిడి.రాంబాబు, మండల విద్యాధికారి జే.తిర్నాథ్ రావు, ఉపాధిహామీ అదనపు కార్యక్రమ అధికారి జగదీశ్వర్రావు పాల్గొన్నారు.

వనరుల ఆవశ్యకతను చిన్నారులకు వివరించాలి

మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: హిందూతత్వం అంటే మతం కాదని, సమూహ జీవన విధానమని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందాను అంతా స్పూర్తివంతంగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు కోరారు. పునర్వి ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ శరవణన్ రాజగోపాలన్ ఆధ్వర్యంలో పార్వతీపురం జట్టు ఆశ్రమంలో వివేకానంద జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రకృతి వనరులు ఆవశ్యకతను చిన్నప్పటి నుంచే చిన్నారులకు వివరించాలన్నారు. తద్వారా వారు యువశక్తిగా ఎదిగి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కాగలరని ఆకాంక్షించారు. స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యం, అభివృద్ధి, విజ్ఞానానికి సంకేతాలని డిప్యూటీ ఈఓ పి.బ్రహ్మాజీరావు సూచించారు. ఇందులో భాగంగా గాలి, నీరు, భూమి కాలుష్యానికి కారణాలు, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో నీపాత్రఅనే అంశంపై వకృత్వ , వ్యాసరచన, పెయిటింగ్ పోటీలు, సంప్రదాయ వంటలు, పర్యావరణ హితమైన అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ ప్రతిభను చాటారు. అనంతరం గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు నందివాడ కృష్ణబాబు పంపిణీ చేసిన బహుమతులను విజేతలకు అందించడం తోపాటు అతిథులను జ్ఞాపకాలతో సత్కరించారు. కార్యక్రమంలో జట్టు నిర్వాహకులు పద్మజమ్మ, పంచాయతీ రాజ్ డీఈ లక్ష్మణరావు, విక్రమపురం ఎంపీటీసీ దేవకోట వెంకటనాయుడు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణ, ఉపాధ్యాయులు రేవళ్ల సతీష్ రాజు, గొండేల రాజు, అల్లువాడ కైలాసరావ్, గొంగాడ రామారావు, చుక్కా పారినాయుడు, సీహెచ్.రామకృష్ణ, వనజ, పి.శైలజ, ఎం.ఈశ్వరరావు, మీగడ శ్రీనివాసరావు, కమల, ఎం.విజయమోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్టాంప్ పేపర్ విక్రయదారులపై విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర వ్యాప్తంగా స్టాంప్ పేపర్ అమ్మకందారులపై విజిలెన్స్ శాఖ జరిపిన తనిఖిలలో భాగంగా శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి ఏ సురేష్ బాబు ఆదేశాల మేరకు గురువారం విజయనగరం పట్టణంలో పలు లైసెన్స్ స్టాంప్ వెండర్లను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయడమైనది. తనిఖీల్లో కొందరు స్టాంప్ వెండర్లు నిర్దేశిత ముఖ

విలువ కన్నా అధిక ధరలకు స్టాంప్ పేపర్లను అమ్ముతున్నట్లు విజిలెన్స్ అధికరులు గుర్తించి సంబంధిత అమ్మకాందరుల పై చర్యలకు సిఫారసు చేయనున్నారు. ఈ దాడులలో విజిలెన్స్ ఇనస్పెక్టర్ సింహాచలం, హెడ్ కానిస్టేబుల్ అప్పన్న, పురుషోత్తం పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు తనిఖీలు

విశాలాంధ్ర-మక్కువ: పార్వతీపురం మక్కువ మండలంలో శంబర జాతర సందర్భంగా గ్రామంలో పలు పారిశుధ్య కార్యక్రమాలును ఎంపీడీవో దేవకుమార్ పరిశీలించారు. కాలువలకు పూడికలు తీయించి ఎటువంటి మురుగునీరు నిలబడకుండా కాలువలను శుభ్రం చేయించారు. అనంతరం దోమలు ప్రబలకుండా మందులను కాలువలపై స్ప్రేయింగ్ చేశారు. ఎంపీడీవో దేవకుమార్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ పారిశుధ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

పనుకుపేటలో కాలువల్లో పూడికతీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పనుకుపేట గ్రామంలోని అన్ని వీదుల్లో కాలువల్లో పేరుకుపోయిన పూడికను పారిశుధ్య నిల్వలు తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్పంచ్

బంకురు పద్మావతి శ్రీహరినాయుడు, సెక్రెటరీ సంతోష్ కుమార్ వాలంటీర్లు దగ్గరుండి చెత్తా చెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.

శరవేగంగా ఆసుపత్రి భవన నిర్మాణపనులు

విశాలాంధ్ర-తెర్లాం: బాడంగి:బాడంగి మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో నాబాను నిధుల కింద మంజూరు అయిన అదనపు భవనాలు

శరవేగంగా పనులు జరుగుతున్నాయని వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చిన ప్రజలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రెండు సంవత్సరాలు క్రితం మంజూరు అయిన భవనాలను ఇంతవరకు పాత కాంట్రాక్టర్ లు నత్త నటకన సాగాయని , ఇటీవల కాంట్రాక్టర్ టెండర్లు కు పిలిచి కొత్త వారికి ఇవ్వడం జరిగింది అని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ దారుడు అయిన త్వరితగతిగ పనులు పూర్తి చేసి అనుకున్న విధంగా పనులు పూర్తి చేసి వైద్య అధికారులకు భవణం అందిస్తామని వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మెరుగైన వైద్యం మరింత అందనుంది అని ,ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతం చేస్తున్నాం అని బిల్డింగ్ నిర్మాణం చేయిస్తున్న ఇంజినీరింగ్ రవి గురువారం విశాలాంధ్ర వీలేకర్ తో తెలిపారు.

జిల్లా సమగ్రశిక్షలో పోస్టుల నోటిఫికేషన్ అబద్ధం

జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డాక్టర్ వేమలి స్వామి నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా సమగ్రశిక్షా కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వస్తున్న వార్తలలో ఎలాంటి నిజం లేదని జిల్లా సమగ్రశిక్షా అధనపు పథక సమన్వయకర్త డా. వేమలి స్వామి నాయుడు తెలిపారు. జిల్లా సమగ్రశిక్షా కార్యాలయంలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్స్ మొదలగు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయినట్లు జిల్లాలో ఒక అబద్ధపు ప్రచారం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచినట్లు ఆయన తెలిపారు. అయితే జిల్లా కార్యాలయంలో పోస్టులు భర్తీ చేయాలని తమకు స్టేట్ అధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఎపిసి చెప్పారు. కానీ ఒక ఫేక్ వెబ్ సైట్ ద్వారా జిల్లాలో ఉన్న విషయం తన నోటిసులోకి రావడం వలన ఈ ప్రకటన విడుదల చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాకుండా registrationfee165@ybl అనే upi app ద్వారా నిరుద్యోగుల నుంచి రూ. 980/- నగదు కూడా దరఖాస్తు రుసుము వసూలు చేస్తున్నారని తెలిపారు. అయితే ఈ వెబ్ సైట్ కు గాని, %బజూఆ ఖజూజూ% రన్ చేస్తున్న వారికి గాని జిల్లా సమగ్రశిక్షా వారికి ఎలాంటి సంబందము లేదని ఎపిసి డా. స్వామినాయుడు ఈ సందర్భంగా వివరించారు. కావున జిల్లాలో ఉన్న నిరుద్యోగులు అందరూ ఈ విషయాన్ని గమనించి మోసపోవద్దని సూచించడమైనది.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఇలపై రంగుల హరివిల్లులు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు. వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలు మంత్రముగ్ధులను చేశాయి. రమణుల మునివేలి కొసలు తగిలిన

ముగ్గు పొడులు మట్టిపైపడి మనోహర చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. సృజనాత్మకతకు అద్దంపట్టాయి. సంక్రాంతి సొగసులు ప్రస్ఫుటమయ్యాయి . గురువారం ఆనంద గజపతి ఆడిటోరియం లో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలకు అతిథిగా విచ్చేసిన ప్రముఖ టీవీ, సినీ నటి జ్యోతి రాయ్ (గుప్పెడంత మనసు ఫేమ్ జగతి) సందడి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ వాతావరణం చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందని పేర్కొన్నారు వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా భారతీయ సనాతన సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో భాగంగా మహిళలను ప్రోత్సహించేందుకు రంగోలీ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

సతివాడలో యువత శ్రమదానం

విశాలాంధ్ర-భామిని: సతివాడ పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి భవానీ శంకర్ అధ్యర్యములో గురువారం యువత స్వచందముగా శ్రమదాన పనులు చేపట్టారు. గ్రామంలో ప్రభుత్వ భవనాలు పంచాయతీ, సబ్ సెంటర్ అవరణములో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో ప్రధాన కూడలిలో చెత్త చేదారని తొలగించి సంక్రాంతి పండుగ సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాసిర్ల రామారావు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లెళ్లమూడి అమ్మ శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జిల్లెళ్లమూడి అమ్మ సేవా సమితి వారి ఆధ్వర్యంలో జిల్లెళ్లమూడి అమ్మ శత జయంతి ఉత్సవాలను శృంగవరపుకోటలోని దత్తసాయి మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలు, సాయి బాబా

భక్తులకు జూస్ విశ్రాంత సంస్కృతోపన్యాసకురాలు వి.కస్తూరి భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు పండితులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.కస్తూరి, వేదపండితులు విన్నకోట భాస్కరశర్మ, గ్రామపెద్దలు జీఎస్ నాయుడు, మురళి సాయి, ఇంటి రమణ, ఉపాధ్యాయిని వేమలి భారతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : పట్టణంలోని శ్రీమన్నార్ రాజగోపాలస్వామిఆలయంలో గురువారం సంగీత త్రిమూర్తులలో ఒకరైన సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవం వైభవంగా జరిగింది. ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్ ,రోటరి

డిఎస్ఆర్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ,రోటరిదశిగిపేర్రాజుమ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శ్రీపైడితల్లిఅమ్మవారిఆలయంనుండి శ్రీత్యాగరాజస్వామి చిత్రపటనికి ఆలయ అర్చకులు హారతులుఇచ్చిన తర్వాత మంగళవాద్యాలతో వేదికవరకు తిరువీధోత్సవం జరిగింది. వేదికవద్ద శ్రీస్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మ్యూజిక్ అకాడమీతోపాటు పట్టణంలోని పలుసంగీతకళాశాలలు, పాఠశాలకుచెందిన కళాకారులు, విద్యార్థులు త్యాగరాజ పంచరత్న కుర్తనలు జగదానందకారక ,కనకనరుచిరా, సాధించెనే, ఎందరోమహానుభావులు గానంచేసారు. ఈ కార్యక్రమంలోఎఫ్ఎఫ్ఏ ప్రతినిధులు, మ్యూజిక్అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు డా.మండపాకరవి,ఉసికలచంద్రశేఖర్, డాక్టర్.డి.వి.శ్రీకాంత్, డాక్టర్. అయగారి రాఘవరావు, జి.వీరభద్రరావు, త్యాగయ కీర్తనలు ,శాస్త్రీయసంగీతంగురించివివరించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఎంపీ బెల్లాన చంద్ర శేఖర



రావుతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి సిలిండర్ కి రూ.200 సబ్సిడీ రావడంతో పాటు, రూ.12 లక్షలు బీమా సౌకర్యం ఉన్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర-బొబ్బిలి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు

ఇదేంఖమనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెంటు.లక్షున్నాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబి నాయన) లు ఆదేశానుసారం బొబ్బిలి పట్టణంలో గల 7వ వార్డులో పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్‌బాబు సతీమణి 7వ వార్డు టి.డి.పి. ఇంచార్జ్ రాంబార్కి.స్వప్న అలాగే 8వ వార్డు కౌన్సిలర్ రాంబార్కి. శరత్‌బాబు, 7 , 8 వార్డులలో వార్డు సభ్యులు,కార్యకర్తలతో కలసి గురువారం ఇంటి ఇంటికి వెళ్లి ఈ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో ప్రజలకు వివరిస్తూ, ప్రజలందరూ ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో అడిగి తెలుసుకున్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కృష్ణరాయుడుపేట పంచా యతీలో మండల పరిషత్ నిధులతో సిసి రోడ్ బెర్మల్స్, గ్రావెల్ రోడ్డు నిర్మాణాలకు వేపాడ

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు(సతీష్) గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్టు ఎంపీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడప ఈశ్వరావు , గ్రామ సర్పంచ్ చేలుబోని మునలి నాయుడు (బాలబాబు), మాజీ సర్పంచ్ అలబోని పైడిబాబుగారు, సచివాలయం కన్వీనర్ బోజంకి శ్రీను, వైఎస్సార్సీపీ నాయకులు బొడ్డు శ్రీనువాస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగ పరుచుకోవాలి

విశాలాంధ్ర-డెంకాడ:ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన పథకాలను సద్వినియోగపరుచుకొని తద్వారా కుటుంబాన్ని చక్కగా తీర్చిదిద్దుకోవాలని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు గురువారం వైయస్సార్ క్రాంతి పథకం ఆఫీసులో పీఎం ఈజిపి పథకం ద్వారా ఇరువురు కు సబ్సిడీపై కారు జిరాక్స్ మిషన్ ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు డెంకాడ ఎస్.బి ఐ సౌజన్యంతో దొడ్డిబాడువ గ్రామానికి చెందిన డోలా రామారావుకు కారును డెంకాడకు చెందిన గంజి పద్మావతి కి ఏపీజీవీబీ బ్యాంక్ సౌజన్యంతో జిరాక్స్ మిషన్ ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో డెంకాడ పీఏసీఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం సర్పంచ్ గౌరీ వైయస్ సర్పంచ్ ఆదినారాయణ సురేష్ వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం విజయలక్ష్మి సిసిలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీ

నేడు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా, స్థానిక శిల్పారామంలో జిల్లా యంత్రాంగం గురువారం ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, బాలికలు హాజరై పోటీలో పాల్గొని, పోటాపోటీగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ఉత్తమ రంగవల్లులను ఎంపిక చేసి, శుక్రవారం జరిగే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందజేయనున్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఎపిడి సావిత్రి, మెప్మా పిడి సుధాకరరావు, జిల్లా పర్యాటకాధికారి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, ఐఅండ్‌పిఆర్ ఎడి డి.రమేష్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

నేడు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాలను శుక్రవారం శిల్పారామంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 10 గంటలకు హరిదాసు కీర్తనలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమవుతాయి. దీనిలో భాగంగా సంప్రదాయ పిండివంటల ప్రదర్శన, గంగిరెద్దులు, గాలిపటాల ప్రదర్శన, కోలాటం, చెక్క భజన తదితర సాంస్కృతిక కార్యక్రామలు జరుగుతాయి.సాయంత్రం 4 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, సంప్రదాయ వస్త్రధారణ పోటీలు ఉంటాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు, వివిధ సాంస్కృతిక సంస్థలు పాల్గొంటాయి.